# ఆడబిడ్డల పెండ్లికి కల్యాణలక్ష్మితో ఆర్థిక భరోసా



కాటేపల్లిలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న పెద్దకొడప్‌గల్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి



హంగర్గలో షాదీ ముబారక్ చెక్కును అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు నీలూపటేల్

**చెక్కులను పంపిణీ చేసిన ప్రజా ప్రతినిధులు**

పెద్ద కొడప్‌గల్ /నిజంసాగర్, అక్టోబర్ 8: పేదింటి ఆడ బిడ్డ పెండ్లికి వరం కల్యాణలక్ష్మి అని, దీంతో ఆర్థిక భరోసా లభిస్తున్నదని పెద్ద కొడప్‌గల్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాటేపల్లి గ్రామంలో ఏడుగురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన ఆదివారం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. పేదింటి తల్లిదండ్రులకు ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక ఇబ్బందులు కలుగవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ మండలంలోని హంగర్గ గ్రామంలో ఇద్దరికి మంజూరైన షాదీ ముబారక్ చెక్కులను బీఆర్‌ఎస్ నాయకుడు నీలూ పటేల్ లబ్ధిదారులకు ఆదివారం అందజేశారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సాయాగౌడ్, మాధవ్‌రావు దేశాయ్, దాదారావు పాటిల్, బొంపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డలకు పండుగ కానుక

# బతుకమ్మ చీర



మగ్దుంపూర్‌లో చీరలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ లక్ష్మీనారాయణ

నిజాంసాగర్/ పిట్లం, అక్టోబర్ 8: రాష్ట్రంలోని ఆడపడుచులకు బతుకమ్మ పండుగ కానుకగా సీఎం కేసీఆర్ చీరలను అందజేస్తున్నారని మగ్దుంపూర్ సర్పంచ్ లక్ష్మీనారాయణ అన్నారు. గ్రామంలోని ఆడపడుచులకు బతుకమ్మ చీరలను ఆయన అందజేశారు. కార్యక్రమంలో నాయకులు విఠల్‌గౌడ్, భాను తదితరులు పాల్గొన్నారు.

పిట్లం మండలంలోని సిద్దాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ హన్మంత్‌రావు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉదయ్‌కిరణ్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



సిద్దాపూర్‌లో ఉపసర్పంచ్ హన్మంత్‌రావు

# నేడు సదాశివనగర్ మార్కెట్ కమిటీ భవన ప్రారంభం

**• ప్రారంభించనున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్ • వివరాలు వెల్లడించిన ఏఎంసీ చైర్మన్ సాయిరెడ్డి**

సదాశివనగర్, అక్టోబర్ 8: సదాశివనగర్‌లో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన భవనాన్ని ఎమ్మెల్యే జాజాల సురేందర్ సోమవారం ప్రారంభిస్తారని ఏఎంసీ చైర్మన్ పుల్గం సాయిరెడ్డి, వైస్ చైర్మన్ వడ్ల రాజేందర్ చారి, కార్యదర్శి గంగు తెలిపారు. సదాశివనగర్ మార్కెట్ కమిటీ కార్యాలయంలో వారు ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సదాశివనగర్, తాడ్వాయి, రామారెడ్డి, రాజంపేట్ మండలాలను కలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా వ్యవసాయ మార్కెట్ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. కొత్త భవనం, మార్కెట్ యార్డు కోసం నిధులు మంజూరు చేయడంతో నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. కొత్త భవనాలను ఎమ్మెల్యే సురేందర్ ప్రారంభిస్తారని, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ సూపర్‌వైజర్ నామాల లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు ఆకుల సిద్ధిరాములు, మహ్మద్ సాదక్ అలీ, నాగరాజుగౌడ్, ప్రభాకర్, దత్తూరావు, మధుకర్ రావు, సిద్ధిరాములు, రాజిరెడ్డి, మహేశ్వరి, రామారావు, ప్రేమ్ దాస్, విండో చైర్మన్ కమలాకర్ రావు, సర్దార్, సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న ఏఎంసీ పాలకవర్గ సభ్యులు

# నాటుసారా స్వాధీనం

రామారెడ్డి, అక్టోబర్ 8: మండలంలోని రాజమ్మ తండాపై ఎక్సైజ్ పోలీసులు ఆదివారం దాడి చేశారు. ఈ సందర్భంగా తండాలోని గంగావత్ గోపాల్ ఇంట్లో ఆరు లీటర్ల నాటుసారా లభ్యమైంది. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు రామారెడ్డి ఎస్సై సుధాకర్, కామారెడ్డి ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ కుమార్ తెలిపారు. దాడిలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసు ఉద్యోగాలు సాధించిన యువతకు సన్మానం




పోలీసు ఉద్యోగాలు సాధించిన ముగ్గురు సోదరులను సన్మానిస్తున్న శేఖాపూర్ సర్పంచ్

నిజాంసాగర్/ మద్నూర్/ పెద్ద కొడప్‌గల్, అక్టోబర్ 8: మద్నూర్ మండలంలోని శేఖాపూర్‌లో పోలీసు ఉద్యోగాలు సాధించిన ముగ్గురు సోదరులు సతీశ్, సచిన్, నితీన్‌తోపా టు వారి తల్లిదండ్రులను సర్పంచ్ ఎంకే పటేల్ ఆదివారం సన్మానించారు. బీఆర్‌ఎస్ హయాంలోనే చాలా మందికి సర్కారు కొలువు లు వచ్చాయని సర్పంచ్ తెలిపారు. ఉపసర్పంచ్ గౌతమ్ పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ మండలంలోని కాస్లాబాద్‌లో ప్రభుత్వ కొలువులు సాధించిన ముగ్గురిని సర్పంచ్ శోభ, ఎంపీటీసీ సాయిలు ఆదివారం సన్మానించారు. కానిస్టేబుల్‌గా ఎంపికైన కలంధరి లక్ష్మణ్, కుర్లెపు యోగేశ్వర్‌తోపాటు బీపీఎంగా ఉద్యోగం పొందిన కుమ్మరి సుజాతకు శాలువా కప్పి సత్కరించారు. విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరిస్తూ.. ఉత్తమ సేవలను అందించాలని సూచించారు. కార్యక్రమంలో కుర్లెపు హన్మాండ్లు, ఆకుల సతీశ్, సాయాగౌడ్, సలీమ్, భూషప్ప పటేల్ పాల్గొన్నారు. బిచ్కుంద మండలంలోని హస్గుల్ గ్రామానికి చెందిన శేక్ వాజిద్, శేక్ సాహిల్ కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని సర్పంచ్ మారుతి సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు హకీం, తురాబుద్దీన్, నజీర్, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.



హస్గుల్‌లో సర్పంచ్ మారుతి..



కాస్లాబాద్‌లో సర్పంచ్ శోభ..

# అన్నదాత కుటుంబాలను ఆదుకునేందుకే 'రైతుబీమా'



ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకుడు విజయ్ తదితరులు

పిట్లం, అక్టోబర్ 8: మండలంలోని మద్దేల్‌చెరువు గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు ఇటీవల మరణించారు. దీంతో బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతుబీమాను మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను నామినీలకు బీఆర్‌ఎస్ నాయకుడు విజయ్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్దేల్‌చెరువు గ్రామానికి చెందిన మల్కాపురం అంజయ్య, మెరుగు సాయిలు మరణించారని, వారి నామినీలు పెంటవ్వ, భూమవ్వకు బీమా మంజూరు అయ్యిందని తెలిపారు. రైతు కుటుంబాలను ఆదుకునేందుకే ప్రభుత్వం బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, మద్దేల్‌చెరువు ఉప సర్పంచ్ రమేశ్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు సాయాగౌడ్, హన్మాగౌడ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ తరలిన ముదిరాజ్‌లు

ఎల్లారెడ్డి రూరల్/ పిట్లం/ సదాశివనగర్, అక్టోబర్ 8: సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు ఎల్లారెడ్డి పట్టణం నుంచి ముదిరాజ్ కులస్తులు బయల్దేరి వెళ్లారు. రాజకీయాల్లో ముదిరాజ్‌ల పాత్ర తదితర అంశాలపై సభలో చర్చించనున్నట్లు వారు తెలిపారు. హైదరాబాద్ తరలిన వారిలో దుద్దుల సాయిరాం, గంట సాయిలు, పుల్గల దత్తు, రవీందర్, గోనె శ్రీకాంత్, సంతోష్ తదితరులు ఉన్నారు. ముదిరాజ్ సంఘం పిట్లం మండల అధ్యక్షుడు బుడాల నవీన్ ముదిరాజ్, సంఘ సభ్యులు హన్మాండ్లు, విఠల్, మోహన్ తదితరులు సికింద్రాబాద్‌కు తరలివెళ్లారు. ముదిరాజ్ సంఘం సదాశివనగర్ మండల అధ్యక్షుడు పెసరి సాయిలు ఆధ్వర్యంలో ప్రతినిధులు స్వామి, పొన్న సాయిలు, తుపాకుల సాయిలు, వెంకన్న, రమేశ్, భైరయ్య తదితరులు సికింద్రాబాద్‌కు తరలివెళ్లారు.



పిట్లం నుంచి తరలివెళ్తున్న ముదిరాజ్ కులస్తులు